


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 19 మార్చి 2025

# సమృద్ధిగా త్రాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు, కలెక్టర్....



- రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇరిగేషన్ సాగునీరు ద్వారా రైతుల వరి పంట సమృద్ధిగా ఉంది
- రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీరు, సరఫరా,
- వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్



మిగతా 5లో



# పుస్తకావిష్కరణ చేసిన : జిల్లా కలెక్టర్.మను చౌదరి



మిగతా 5లో







# ఉపాధి హామీ, పంచాయతీరాజ్ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిది: ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో గ్రామాలలో చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారంజిల్లాలో గ్రామీణాభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు అయిన ఈ నెల 24లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ల పనులను, ఈ గడువులోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన రహదారులు వేయించాలని అన్నారు.గ్రామీణాభివృద్ధి పనులకు అవసరమైన సాంకేతిక అనుమతులను అధికారులు వెంటనే పొందాలని కలెక్టర్ సూచించారు. అనుమతుల ఆలస్యానికి పనులు నిలిచిపోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో మస్టర్ లు, జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే ఆ పనులకు సంబంధించిన ఫొటోలు సిద్ధం చేయాలని %ణ=ణా% అధికారులకు సూచించారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పల్లెల్లో నడుస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రోడ్ల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. గ్రామాలలో వేస్తున్న రోడ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయడం, మెటీరియల్ సమకూర్చడం, నిర్మాణ నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, రోడ్ల నిర్మాణం సరిగ్గా జరుగుతున్నదని నిర్ధారించుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు. పాఠశాలలకు అవసరమైన రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు మరింత సురక్షితమైన వాతావరణం అందించేందుకు వీటిని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు.ఇప్పటికే ప్రారంభించిన పనుల పరంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయం పెంచుకుని, ప్రజలకు ఉపయోగ పడేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువుల్లో పనులను పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశ లో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ధర్నాలపై నిషేధం ప్రజాస్వామికం

బెజ్జంకి,సూర్యన్యూస్: ఉద్యమాల పురిడి గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు నిరసనలు నిషేధిస్తూ విసి ఇచ్చిన ఉత్తర్వులు ప్రజాస్వామికమని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల హక్కులను హరించేలా విడుదల చేసిన సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లకుండా మండల బీఆర్ఎస్వి,యూత్ విభాగం నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షుడు బిగుల్ల మోహన్ మాట్లాడుతూ విసి ఇచ్చిన సర్క్యులర్ ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు విద్య,నిరుద్యోగ సమస్యల మీద ప్రశ్నిస్తే తప్ప అని ప్రశ్నించారు. చాతవేణి మహేష్,కల్లూరి అజయ్,బోనగిరి నవీన్,కత్తి అనిల్ తదితరులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపట్టాలి

### – 7వ రోజు కొనసాగిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

### –సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,బీజేపీ నాయకులు



బెజ్జంకి,సూర్యన్యూస్: ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాతే గ్రూపు-1,గ్రూప్-2,గ్రూప్-3 ఉద్యోగాల నియమాకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు వడ్లూరి పర్శరాములు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు 7వ రోజు కొనసాగాయి. ఎమ్మార్పీఎస్ నిరసనల దీక్షా శిబిరాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,బీజేపీ నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడారు వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉద్యోగాల నియామకాలు ఆపేయాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరి వేద మహిపాల్ రెడ్డి,బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు,బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, వంగలనరేందర్,బీజేపీ నాయకులు బుర్ర మల్లేశం,సాన వేణు,సంగ రవి,గైని రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలోని మంగళవారం రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం సహకారంతో రైతులకు నేరుగా శాస్త్రవేత్తల ద్వారా వివిధ సాంకేతిక సాగుకు సంబంధ అంశాలపై అవగాహనలో భాగంగా రైతు నేస్తం కార్యక్రమం విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ వారం ముఖ్యంగా ఈ వేసవికాలంలో మామిడి పండ్ల తోటల సాగు యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ నీటి యాజమాన్య పద్ధతులు అధిక దిగుబడులు సాధించడానికి వివిధ సాంకేతిక అంశాలను గూర్చి ప్రముఖ శాస్త్రవేత్త హరికాంత్ పండ్ల పరిశోధన స్థానం సంగారెడ్డి వారు రైతుల కు వివరించడం జరిగింది అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త అయినటువంటి సయ్యద్ అహమ్మద్ గారు ఈ వేసవికాలంలో వివిధ పంటల్లో తీసుకోవాల్సిన చీడపీడల యాజమాన్యం మరియు నీటి యాజమాన్య పద్ధతుల గూర్చి వచ్చే వానాకాలంలో నేల సంరక్షణ కోసం మరియు సేంద్రియ కర్బన పదార్థం



పెంపు కోసం పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా జనుము పంటల సాగు విధానం గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణతో పాటుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయి కృష్ణ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాభవాని దేవాలయ వార్షికోత్సవం

కంది మేజర్ న్యూస్ : సంగారెడ్డి మండలం ఈశ్వరపురంలోని సప్త ప్రకారయుత దుర్గాభవాని దేవాలయం వార్షికోత్సవ వేడుకలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. భక్తుల సందడిలో అమ్మవారి కుంకుమార్చనలు, చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా పుష్పాలతో, దేవతా శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు. ఈ నెల 20వ తేదీన సాయంత్రం 6 గంటలకు లక్ష దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## భూంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మండలంలోని భూంపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల సిసి రోడ్డు 2 లక్షల రూపాయల బోరు మోటర్ ప్రారంభం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అక్బర్ పేట భూంపల్లి మండల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందించి మండలాన్ని అని రంగాలలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్ దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ జిల్లా నాయకులు చెరుకు అమర్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి కూడావెల్లి చైర్మన్ ఊశయ్య గారి రాజిరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లన్న గారి మహి సురేందర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత మండల యూత్ అధ్యక్షుడు అబ్బుల లోకేష్ గౌడ్ ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి భీమ్ రావు పుల్లని ఎల్లయ్య దామోదర్ గౌడ్ బాల్తే వెంకటేశం భూపతి రెడ్డి ఐరేని సాయి గౌడ్ కూతురి చందు తిప్పన బోయిన స్వామి పోతార ముత్యాలు కటికే రాజు తేజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ దెబ్బ తగలకుండా

### జాగ్రత్తలు పాటించాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎండ దెబ్బ తగలకుండా ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ అన్నారు. మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేస్తున్న పనులను పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్యతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉండడం వలన ఉపాధి కూలీలకు త్రాగునీరు మెడికల్ కిట్టు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పని ప్రదేశంలో కల్పించినట్లు తెలిపారు. ఉపాధి కూలీలు ఉదయం సమయంలోనే త్వరగా పనులు పూర్తిచేసుకుని ఇంటికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల బకాయిలు ఇవ్వలేమనడం సరికాదు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ఇవ్వలేమనడం సరికాదని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్రబాను అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని రేబర్తి పాఠశాలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిపడిన ఐదు డిఏలను 2023 జూలై నుండి అమలు చేయాల్సిన పి ఆర్ సి ని అడగవద్దని ప్రతినెల జీతాలు ఇవ్వడం కష్టం అని ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని ఆయన ఖండించారు. ఉద్యోగులవి గొంతెమ్మ కోరికలు కాదని వారికి రావాల్సిన న్యాయమైనటువంటి బకాయిలను ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉపాధ్యాయ ఉద్యోగుల ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ 15 నెలలు గడిచిన ఒక సమస్య కూడా పరిష్కరించకపోవడం చాలా బాధాకరం అన్నారు. పెండింగ్లో ఉన్న సుమారు 800 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిటిఎఫ్ మండల బాధ్యులు బి నర్సింహులు, జె మల్లేశం, జె సంపత్ కుమార్, ఎండి రఫత్ ఉమర్, పి ప్రశాంత్, కే రాజశేఖర్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళాలకు బాలికలకు ఉన్న రక్షణ చట్టాల గురించి అవగాహన నిర్వహించిన

**బాలికల ఉన్నత పాఠశాల లో విద్యార్థునిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన సిద్దిపేట షీటీమ్ బృందం పోలీసులంటే భయం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి ఉపాధ్యాయులు అంటే భయము భక్తి ఉండాలి కుటుంబ సమస్యలను చదువుతో ముడి పెట్టవద్దు అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి సిద్దిపేట షిటిం ద్రుందం : దుబ్బాక సి ఐ శ్రీనివాస్**

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా మంగళవారం రోజున కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దుబ్బాక సి ఐ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు అంటే భయం వీడాలి ఏదైనా ఉంటే ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. పరీక్షలు అంటే భయపడవద్దు. ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యంమన్నారు. ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలన్నారు. ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యంమన్నారు. ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలని తెలిపారు. కుటుంబ సమస్యలను చదువుకు ముడి పెట్టవద్దున్నారు. ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్ట్ సాధిస్తారని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యంఅన్నారు. సోషల్ మీడియా సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క




పరిణామాల గురించి ఇవి టీజింగ్ గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి సైబర్ సెక్యూరిటీ మైనర్ డ్రైవింగ్ డయల్ 100 ప్రాముఖ్యత సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సెల్ఫ్ డిఫెన్స్ మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ స్వప్న ఉపాధ్యాయులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్ ఏఎస్ఐ మహిళ కానిస్టేబుల్ మమత కానిస్టేబుళ్లు ప్రవీణ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బి. ఆర్. యస్. వి. నాయకులు ముందస్తు అరెస్ట్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : చేర్యాల మండలకేంద్రంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసనగా బి. ఆర్. యస్. వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా చేర్యాల పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు అయిన నాయకులు.బి. ఆర్. యస్. వి రాష్ట్ర నాయకులు జింకల పర్వతాలు,చేర్యాల పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం,పుల్ల రవి కుమార్,పారం బాను,పొన్న కృష్ణ,మహేష్,యూత్ నాయకులు కిషోర్ తదితర్లు పాల్గొన్నారు.

## 30 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తో బౌండరీ, వాల్ కి శంకుస్థాపన



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం ముస్లిం సహోదరుల కోరిక మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో పట్టణంలోని ఈదగా మరియు కబరస్థాన్కు 30 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తో బౌండరీ వాల్ నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ ఉమా, ఇంజినీర్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎండి చోటు, ఎండి లతీఫ్, సజ్జి, లైక్, హాజీ, సాబీర్, అలీమ్, రహమత్, ఖదీర్, వాజిద్, వసీం తోపాటు మత పెద్దలు మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తొగర్ పల్లిలో రాజస్థాన్ సర్పంచ్ల బృందం పర్యటన



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని తో గర్ పల్లి గ్రామంలో రాజస్థాన్ సర్పంచ్ ల బృందం మంగళవారం పర్యటించింది. గ్రామంలో అమలవుతున్న ఉపాధి హామీ పనులు. వైకుంతధామం. డంపు యాడ్ నిర్వహణ. నర్సరీల నిర్వహణ. ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీలో అమలవుతున్న పనులపై ఇక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు సర్పంచులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్. ఎం పి ఓ శ్రీనివాస్. ఏపీవో వీరప్ప గ్రామపంచాయతీ కార్యదర్శి నరసమ్మ. రాజస్థాన్ సర్పంచుల బృందం అధికారులు పాల్గొన్నారు.

## నేడే టైం బజార్ వేలం పాట

### మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలోని 2025-26 సంవత్సరం గాను ప్రతి సంవత్సరం లాగా బుధవారం టై బజార్ వేలంపాట ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో బహిరంగంగా వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ముందుగా వేలంపాటలో పాల్గొన్నవారు డిపాజిట్ చెల్లించి టైం బజార్ మరియు పశువుల సంత వేలంపాటను లో పాల్గొనాలని.మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొని గత సంవత్సరం కంటే అభివృద్ధి చాలా పెరిగింది కాబట్టి వేలంపాటలో పాల్గొనేవారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రెట్టింపు స్థాయిలో వేలంపాట పాడి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నస్కల్ లో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం ఎస్ డి ఎఫ్ నిధులలో భాగంగా అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించామని తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ లేనందున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 3 లక్షల వ్యయంతో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించామన్నారు. డ్రైనేజ్ నిధులకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మా గౌడ్,ఎల్లా గౌడ్, శ్రీనివాస్,పిట్లమహేష్, మాధవ రెడ్డి,నాతి నారాగౌడ్, శంకర్ గౌడ్,నవీన్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్,మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

## మనోరహాబాద్లో రేషన్ బియ్యం పట్టివేత



తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కూచారం గ్రామం వద్ద గల పంజాబీ దాబా వద్ద హైదరాబాద్ వైపు నుండి నాగపూర్ వైపు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం గల లారీని ఎస్సై సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ మనోహరాబాద్ మరియు విజిలెన్స్ డిపార్ట్మెంట్ వాళ్ళు పట్టుకొని విచారించగా, శ్రీశైలం రోడ్ నుంచి వస్తూ మహారాష్ట్రకు తీసుకొని వెళుతున్నారని తెలిపారు, వివరాల ప్రకారం డ్రైవర్ పేరు షేక్ మోహిత్ సన్నాఫ్ షోయబ్ మహారాష్ట్ర అని తెలిపారు,డ్రైవర్ పై మరియు లారీ ఓనర్ పై మరియు పిడిఏస్ బియ్యాన్ని తరలిస్తున్న ఓనర్ పై ముగ్గురిపై ఆర్ ఐ దీక్షిత్ మనోహరాబాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, ఈ లారీలో సుమారుగా 300 క్వింటాళ్ల పిడిఎస్రైసును తూప్రాన్ కి తరలించినట్లు పేర్కొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ గజ్వేల్ వారి ఆధ్వర్యంలో

### ఉచిత పశువుల వైద్య శిబిరం నిర్వహించడం అయినది



మేజర్ న్యూస్ గజ్వేల్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజ్వేల్ వారి ఆధ్వర్యంలో ధర్మారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిభిరం ను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గౌ., శ్రీ. వంటేరు. నరేందర్ రెడ్డి మార్కెట్ చైర్మన్, ço.P. జాన్ వెస్లీ ప్రథమ శ్రేణి కార్యదర్శి, శ్రీ. సర్దార్ ఖాన్ మార్కెట్ వైస్ చైర్మన్ గౌరవ పాలక వర్గ సభ్యులు నర్సింహారెడ్డి కర్ణకరెడ్డి నరసాగౌడ్ యాదయ్య మరియు నాయకులు సుఖేందర్ రెడ్డి, నక్క రాములు, రమేష్ గౌడ్, ఉదెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీను దప్పు గణేష్, బాలు, జగన్ కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. డాక్టర్ శ్రీ రమేష్ బాబు అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ గజ్వేల్ మరియు వారి సిబ్బంది తో రైతుల యొక్క పశువులకు గర్భకోశ నివారణ వ్యాధి మరియు సాధారణ జబ్బులకు సుమారుగా 105 గేదెలు సుమారుగా 20 ఆవులకు చికిత్స చేయడమైనది.

## గుండె పోటుతో బిఆర్ఎస్ నాయకుడు మృతి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మాజీపేట రాజిరెడ్డి,(53)మంగళవారం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఆయనకు రెండు రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ కాగా స్టంట్లు వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందడం తో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

# జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ : కలెక్టర్

✦ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల చొరవ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల చొరవ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల చొరవ ✦ 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ✦ మార్చి 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

రామయంపేట మేజర్ న్యూస్: అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి.. రాయితీని పొందుతూ.. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్




రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ నేపథ్యంలో లిజిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 22,000 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయని, హౌస్ ఓనర్స్ కి మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత




గడువు లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మే-రకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు ఎల్ఆర్ఎస్ పై దరఖాస్తుదారులకు ఫోన్ కాల్ చేసి ఈ నెల 31లోపు.. 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం నంబర్ 9154293341, .అలాగే రామాయంపేట పురపాలక సహాయ కేంద్రం నంబర్ 9963290800 లలో సంప్రదించవచ్చని తెలియజేస్తున్నారు.

# బిసి, ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

✦ తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు ✦ చల్లపల్లి రైల్వే టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు ప్రతిపాదన ✦ వ్యక్తిగత లబ్ధి కోసం లక్ష జీఓ లను మాయం చేసిన కెసిఆర్ ప్రభుత్వం




గజ్వేల్ మేజర్ న్యూస్: అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదింప చేయడం చారిత్రాత్మక నిర్ణయం కాగా, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభోత్సవానికి కృతజ్ఞతగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గజ్వేల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా బీసీ బిల్లు ఆమోదంతో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రాధాన్యత దక్కనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతుండగా, అట్టడుగున నిలిచిన దళిత సమాజం ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ముందుండాలని సీఎం రేవంత్ రెడ్డి కాంక్షిస్తున్నట్లు చెప్పారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు తీర్మానించగా, చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు పేరును ప్రతిపాదిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యువతను తీర్చిదిద్దే క్రమంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వివిధ రకాల ప్రోత్సాహకాలతో ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్ రావులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండగా, తమ ప్రభుత్వ హయాంలో లక్ష జీవోలు మాయమైన విషయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆజీవోలలో వ్యక్తిగత ప్రయోజనాలు, లబ్ధి పొందే అవకాశాలతోనే వాటిని వెబ్సైట్లో లేకుండా చేసినట్లు వివరించారు.

# విద్యార్థులు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి : జిల్లా పీఆర్టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్య



అందోల్ మేజర్ న్యూస్: విద్యార్థుల జీవితాన్ని మార్చేది టెన్త్ క్లాసేనని జిల్లా పీఆర్టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్య అన్నారు. సోమవారం జోగిపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం నవీన్కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు తప్పకుండా క్రమశిక్షణను తమ జీవితంలో అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ, మాజీ కౌన్సిలర్ డీ.శివశంకర్, పీఆర్టీయు అధ్యక్షుడు నరోత్తం, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, మంజ్యా నాయక్ ,రాములు, హనుమంత్ రాజు , వ్యాయామ ఉపాధ్యాయులు విబి. శ్రీనివాస్లు పాల్గొన్నారు.

# శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద ఘనంగా బోనాలు అగ్నిగుండాలు

జాతర ఉత్సవాలల్లో కిక్కిరిసిన భక్తులు

## రెండవ రోజు కొనసాగిన జాతర ఉత్సవాలు

కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం నాడు అమ్మవారికి ఉదయం నుండి ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్ ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక అలంకరణ చేసి పూజ







కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. జాతర ఉత్సవాలు రెండవ రోజులో భాగంగా అగ్నిగుండాలు మరియు బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్లపోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . ఈ జాతర ఉత్సవాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మ నల్ల పోచమ్మ తల్లి మా కోరికలు నెరవేర్చు తల్లి అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు సకల సౌకర్యాలను కల్పించారు. అగ్నిగుండాల వద్ద, జాతర ఉత్సవాలల్లోఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి ఆదేశానుసారం ఏఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

అనంతరం ఆలయం ఈవో రంగారావు మాట్లాడుతూ గ్రామ పెద్దల సహకారంతో జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని మంగళవారం రోజున అగ్నిగుండాలు బోనాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బుధవారం రోజున బండ్ల ఊరేగింపు గురువారం రోజున పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు సుదూర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈవో రంగారావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు , భక్తులకు నీటి ఎద్దడి లేకుండా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అత్యవసర సమయాలలో హాస్పిటల్స్ సేవలు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు గ్రామ పెద్దలు చిన్నలు గ్రామ ప్రముఖులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమృద్ధిగా త్రాగునీటి సరఫరాకు పటిష్ఠ చర్యలు, కలెక్టర్

◆ రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇరిగేషన్ సాగునీరు ద్వారా రైతుల వరి పంట సమృద్ధిగా ఉంది

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీరు, సరఫరా, ◆ వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కలెక్టర్ విస్తృత పర్యటన చేసి తాగునీటి సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేస్తూఈ వేసవి లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ



నీటి అవసరాలు,ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీతి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేరా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు



వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందినదని జిల్లాలో ఎక్కడా కూడా సాగునీరు కొరత తో పంటలు ఎండిపోవడం జరగలేదని, తెలిపారు.

మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సాగునీరు సరఫరా విషయంలో వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది.వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో. ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ దేవేందర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ కనీస పెన్షన్ ₹5,000కి పెంచాలని డిమాండ్




సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఈపీఎఫ్ కనీస పెన్షన్ను రూ. 5,000కి పెంచాలని కోరుతూ మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కీం వర్కర్లు మాట్లాడుతూ, ప్రస్తుతం అందుతున్న పెన్షన్ జీవనోపాధికి సరిపోవడం లేదని, దీనిని కనీసం ₹5,000కు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే, ఈపీఎఫ్, ఈఎస్ఐ వేతన పరిమితిని ప్రస్తుత స్థాయిలోనే కాకుండా రెండింతలు పెంచాలని, పలు ప్రభుత్వ పథకాల కింద పని చేసే కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలతో సమానంగా జీతాలు చెల్లించాలన్నారు.కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడాలి.ఈపీఎఫ్ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం గమనించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని కార్మిక నాయకులు హెచ్చరించారు.ఈ ధర్నాలో వివిధ సంఘాల నేతలు, కార్మికులు పాల్గొన్నారు. అనంతరం వారి వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు.

# పుస్తకావిష్కరణ చేసిన : జిల్లా కలెక్టర్.మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రతి వ్యక్తిలోని గుణాత్మకమైన ఆర్థిక అక్షరాస్యత స్థాయి వారి వ్యక్తిగత, కుటుంబాల అభివృద్ధికే కాకుండా, సమాజ ఆర్థికాభివృద్ధికి మరియు దేశ, సుస్థిరమైన పురోభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. మంగళ వారం రోజున సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్. గోపాల సుదర్శనం రచించిన "ఫైనాన్సియల్ లిటరసీ' (ఆర్థిక అక్షరాస్యత) పుస్తకావిష్కరణ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి మార్కెట్




కేంద్రీకృత ఆధునిక ప్రపంచములో వ్యక్తుల, సంస్థల, మరియు వివిధ విభాగాల ఆధాయ వనరులు సమకూరే దారులు, పద్ధతులు పెరుగుతున్నప్పటికీ, అవసరాలను తీర్చుకునే అంశాలలో ఆర్థిక పరిజ్ఞాన లేమితో వెనుకబడడం జరుగుతందని అన్నారు.రోజు వారి కనీస అవసరాలను తీర్చుకొలేక తడబడుతు అప్పుల ఊబిలోకి లాగ బడుతున్నారని అందుకు గల ప్రధాన కారణం వారిలో 'ఆర్థిక అక్షరాస్యత లోపించడమే అని వారు పేర్కోన్నారు.వ్యయాల నియంత్రణ లేకపోవడం, భవిష్యత్తు అవసరాలను సరిగా అంచనా వేయలేకపొవడం, అత్యాశతో పెట్టుబడు దారుల ఏంపికలో తప్పుటడుగులు వేయడం, మౌలికమైన ఆర్థిక అంశాలలో కనీస పరిజ్ఞానం




లోపించడం లాంటివి అటు వ్యక్తుల్లో ఇటు వ్యవస్థల్లో తక్కువ ఆర్థిక అక్షరాస్యత సూచికల అని వివరించారు. బ్యాంకింగ్ పథకాలు, ఆర్థిక సంస్థల విధి విధానాలు, ఇన్స్యూరెన్స్ (భీమా) మూల భావనలు, వివిద రకాల పన్నులు, వాటి మదింపు పద్ధతులు, ఆర్థిక సంస్థలు అందించే వివిద ఋణ సౌకర్యాలు, ప్రామాణిక ఆర్థిక సంస్థలు రూపొందించే వనరుల నిర్వహణ అంశాలు మరియు పొదుపు-పెట్టుబడుల విషయంలో విదిగా అనుసరించాల్సిన సూత్రాలను డాక్టర్. గోపాల సుదర్శనం రాసిన ఈ పుస్తకంలో చక్కగా వివరించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరికి తమ నిత్య జీవితంలో తప్పక అవసరమైన ఆర్థిక పరిజ్ఞానాన్ని క్రోడీకరిస్తు ఈ పుస్తకాన్ని రాసిన అధ్యాపకుడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కోంటూ డాక్టర్ గోపాల సుదర్శనంను ఆయన సన్మానించారు. అధ్యాపకులందరు విద్యార్థులకు చిన్నతనం నుండే ఆర్థిక క్రమశిక్షణను, పొదుపు ప్రాధాన్యతను, సమర్ధవంతమైన ఆర్థిక ప్రణాళికల తయారి, పెట్టుబడుల ఆవశ్యకతను, నైపుణ్యాల అభివృద్ధి లాంటి అంశాలను సానుకూల దృక్పథంతో బోధించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి. సునీత, మాజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి , కళాశాల అకాడమిక్ క్వాలిటీ విభాగం కన్వీనర్ మధుసూదన్, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను మెరుగు పరుచుకునేలా కృషి చేయాలి : జిల్లా అదనపు కలెక్టరు గరిమ అగర్వాల్





సిద్దిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : బ్యాంకర్లు వివిధ సెక్టార్లలో ఇచ్చిన లక్ష్యాలను మెరుగు పరుచుకునేలా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఎసిఎల్బి) గరిమా అగర్వాల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన త్రైమాసిక డిసిసి, డిఎల్ఆర్ సి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ముద్ర లోన్ సహా అన్ని రంగాల పథకాలు, కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో బ్యాంకర్లు, అధికారులు సమిష్టిగా కృషి వందశాతం లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రయారిటి, నాన్ ప్రయారిటి సెక్టార్ లో జిల్లాలో టార్గెట్ ను త్వరగా పూర్తిచేయాలని, జిల్లాలో మంజూరైన ఋణాల వివరాలు ఆన్ లైన్ నమోదు ఆలస్యం కాకుండా చూడాలని, డైరీ, మెకనైజేషన్ పైనే ఎక్కువగా ఉన్నందున ఇతర రంగాలైన పౌల్ట్రీ, గొర్రెల పెంపకం మొదలైన వాటిపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖలు మరియు పియం విశ్వకర్మ ఋణాల మంజూరులో బ్యాంకర్లు అవసరానికి అనుగుణంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. లక్ష్యాల సాధనలో సమస్యలు ఎదురై నట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, బ్రాంచీల వారీగా గ్యాప్ లేకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చివరగా నాబార్డ్ వారు జారీ చేసిన పొటెన్సియల్ లింకేజి ప్లాన్ 2025-26 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, నాబార్డ్ డిడియం నిఖిల్, యు బి ఐ ఆర్.ఎం వికాస్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవనం, పశు సంవర్ధక, పరిశ్రమలు మరియు మత్స్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల మెనేజర్లు పాల్గొన్నారు.

# భయాందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలి : పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థినీలు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా వార్షిక పరీక్షలు రాయాలని ఎస్సై శంకర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు 15 నిమిషాల ముందుగా చేరుకొవాలన్నారు. ఎండలు ఉన్నందున తరచు నీళ్ల తాగుతూ సకాలంలో భోజనాలు చేసి అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రికల్ వస్తువులు అనుమతి లేనందున పోలీస్ వారికి సహకరించాలని ఆయన కోరారు.

# అగ్రవర్ణ పేద యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింప చేయాలి
## - రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి దొనూర్ పాండురంగ రెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు కూడా వర్తింపచేయాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి దొనూరు పాండురంగ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం లో భాగంగా 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లతో చేపడుతున్నరు. అయితే ఈ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద య-ువతకు అవకాశం కల్పించకపోవడంతో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు. కులాలతో సంబంధం లేకుండా పేదరికమే లక్ష్యంగా ఏర్పాటు చేయాల్సిన యువ వికాస పథకాన్ని కులం పేరుతో అగ్రవర్ణ పేదలను పక్కకు పెట్టడం ఇది తీవ్ర నిరాశకు గురి చేస్తుందని పాండురంగ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ కులాల్లో పుట్టిన ప్రతి ఒక్కరు ధనవంతులు కారని అందులో ఉన్న పేద యువతకు, నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే అగ్రవర్ణ పేద కులాల్లోని నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత పది రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి అనే అగ్రవర్ణ పేద యువకుడు ఉద్యోగం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరు పిల్లలతో సహా భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే అని అన్నారు. ఈ సంఘటన ఒకటి చాలు అగ్రవర్ణ  కులాల్లో కూడా పేద యువత, నిరుద్యోగులు ఉన్నారని తెలపడానికి నిదర్శనం అని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అగ్రవర్ణ పేదలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆ నిరుద్యోగ యువతకు కూడా రాజీవ్ యువ వికాస్ పథకంలో వారిని కూడా భాగస్వామ్యులు చేస్తూ ఆ పథకాన్ని వర్తింపచేయాలని రెడీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి  దొనూర్ పాండురంగ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే అగ్రవర్ణ కులాల్లోని నిరుద్యోగ యువతను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రెడ్డి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పల్వట్ల  విష్ణువర్ధన్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు మనోజ్ రెడ్డి, పట్టణ రెడ్డి పరివార్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మరియు సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాలలో సిడిసి ఛైర్మెన్ గడీల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో వెంకటాపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇరవై ఒక్క లక్ష 25 వేల తో సీసీ రోడ్డు పనులను మరియు బొబ్బిలిగామ  గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 22 లక్షల 50 వేల తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కృష్ణ, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి ముగ్ధుమ్ పటేల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆశి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగులపల్లి ప్రభు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, చింటూ గౌడ్, బింబాదర్ చారి, భీమ్ సేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు కోసం మూడు గ్రామాల రైతుల వాగ్వాదం

**-సిద్దిపేట, ముస్తాబాద్ రహదారిపై ధర్నాకు దిగిన మాచాపూర్ గ్రామ రైతులు -ఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించిన ఇరిగేషన్ డి ఈ విద్యాసాగర్, రూరల్ సీఐ శ్రీనులు**



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:తమ గ్రామానికి నీరు రాకుండా రెండు గ్రామాలకు చెందిన రైతులు అడ్డుకట్ట వేశారని ఆరోపిస్తూ వెంటనే తమ గ్రామానికి నీటిని విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేట రూరల్ మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన రైతులు, నారాయణరావుపేట మండల పరిధిలోని కోదండరావుపల్లి బంజరుపల్లి గ్రామ రైతులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం తమకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేట, ముస్తాబాద్ రహదారిపై ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదండరావుపల్లి, బంజరుపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు తమ గ్రామానికి నీరు రాకుండా రంగనాయక సాగర్ కెనాల్ లో అడ్డుకట్ట వేసారని, వెంటనే అడ్డుకట్టను తొలగించి తమకు నీటిని విడుదల చేయాలని కోరారు. నీళ్లు లేక తమ పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని వాపోయారు. దీంతో రైతుల ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న రూరల్ ఇరిగేషన్ డి ఈ విద్యాసాగర్, రూరల్ సిఐ శీను, ఎస్ఐ అపూర్వ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని మూడు గ్రామాలకు చెందిన రైతులతో మాట్లాడి, ఒకటి రెండు రోజుల్లోగా మాచాపూర్ గ్రామానికి నీళ్లు వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు.

## పుల్లూరు బండపై ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: పుల్లూరు బండ శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం దేవాలయ వంశపారంపర్య అర్చకులు కల్వకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణమాచార్యులు, విజయ్ కుమార్ నేతృత్వంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారికి పంచామృతాలతో నవకలశాభిషేకం నిర్వహించామన్నారు. అనంతరం ఉత్సవమూర్తులని దేవాలయ ఆవరణలో అలంకరించి సుదర్శన నరసింహ హోమం ఘనంగా నిర్వహించామన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున శ్రీ పుల్లూరి బండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్రం నిర్వహించడం చాలా సంవత్సరాలుగా జరుగుతున్నది అన్నారు. అందులో భాగంగానే దేవాలయ వంశంపారంపర్య అర్చకుల ఆధ్వర్యంలో సాంప్రదాయ శాస్త్రబద్ధంగా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు.ద

## ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
## మండల విద్యాధికారి వెంకటేశం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ :  దివ్యాంగుల విద్యార్థులు అధైర్య పడవద్దని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలోని భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల కోసం ఇచ్చే ఉపకరణాలను వినియోగించుకొని ముందుకు సాగాలన్నారు.. . ప్రతి సంవత్సరం భవిత కేంద్రం సిబ్బంది ద్వారా అన్ని పాఠశాలల్లో దివ్యాంగుల విద్యార్థులను సర్వే ద్వారా గుర్తించి అవసరమైన విద్యార్థులకు ఉపకరణాలు.. వినికిడి యంత్రాలతో పాటు తదితర సామాగ్రిని అందజేయడం జరుగుతుందన్నారు.. ప్రతి గురువారం అర్హులైన విద్యార్థులకు ఫిజియోథెరఫీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ ప్రసన్నలక్ష్మి.. సిబ్బంది రవికిరణ్ రాజు ఎం ఐ ఎస్ సి కోఆర్డినేటర్ సంపత్ రెడ్డి డాటా ఎంట్రీ సంగమేశ్వర్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష సంబరాలు
### -ఉపాధ్యాయుడు నరేందర్ సేవలు అభినందనీయం
### - డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్

రాయపోల్ మేజర్ న్యూస్:  సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో మంగళవారం నాడు తెలుగు భాష  సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోడల్ స్కూల్స్  డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ సర్  పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించి చాలా బాగున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు  పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు..తెలుగు ఉపాధ్యాయులు నరేందర్  సుమారు 7 వేల రూపాయల విలువైన  మెమొంటోలు,పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, 300 మంది పిల్లలకు కన్సోలేషన్ బహుమతులను  డిప్యూటీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ



నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. పద్యపఠన విభాగంలో 50 పద్యాలు, బుర్రకథ ప్రదర్శన, ధారాళంగా చదివే పోటీల్లో ఒక నిమిషానికి 50 నుండి 150 పదాల వరకు చదివారని అభినందించారు,విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించి విజేతలకు,విద్యార్థులందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తెలుగుఉపాధ్యాయుడు నరేందర్ ను అభినందిస్తూ , పిల్లల అబివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు.తెలుగు భాష అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలని,తెలుగు భాష అమ్మ భాష అని, మాతృ భాషలో ఉన్న గొప్పతనం అందరూ తెల్సుకోవాలి అని అన్నారు,తెలుగు ఉపాద్యాయులు నరేందర్ మాట్లాడుతూ.ముందుగా మాకు పూర్తిగా ప్రోత్సాహం అందిస్తూ, మా వెన్నంటి ఉండి, నిరంతరం విద్యార్థుల అబివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కు ధన్యవాదములు తెలిపారు. పిల్లలందరూ చాలా ఉత్సాహంగా అన్నీ పోటీలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు,విద్యార్థులు అందరూ ఒకరితో ఒకరు పోటిపడి నేర్చుకున్నారని, ఈ పోటీల వల్ల చాలా మంది పిల్లల్లో చదవాలనే ప్రేరణ, కొత్త విషయాలను అభ్యసించాలనే ఉత్సాహం, పద్యాలు అభ్యసించాలనే కోరిక కలిగింది.అని తెలిపారు.
పిల్లలలో ఈ విధమైన పోటీతత్వం పెరగడం అనేది.తెలుగు భాష ఉపాధ్యాయుడుగా నాకు ఎంతో సంతోషదాయకం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాల ద్వారానే అధికారంలో వాటా సాధ్యం

## దుబ్బాక మండల అఖిలభారత యాదవ మహాసభ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచ బోయిన శ్రీహరి యాదవ్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లో యాదవుల లేని మొదటి క్యాబినెట్ గా కొనసాగడం దురదృష్టకరమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు.మంగళవారం రోజున దుబ్బాక మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి అఖిల భారత యాదవ మహాసభ దుబ్బాక మండల సమావేశంలో గొల్ల రాజేశ్వర్ యాదవ్ సిద్దరబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులు గా ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు పయ్యావుల రాములు యాదవ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిళ్ళ ఐలయ్య యాదవుల తో పాటు హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ నేడు యాదవులు అత్యంత నిర్లక్ష్యానికి, వివక్షకు గురవుతున్నారని క్యాబినెట్లో ఒక్క యాదవుడు లేకపోవడం అందుకు నిదర్శనమని కావున ఐక్య ఉద్యమాల ద్వారా మాత్రమే అధికారంలో వాటా సాధ్యమవుతుందని గ్రామస్థాయి నుంచి యాదవ సంఘాలను బలోపేతం చేస్తూ మండల జిల్లా కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు జనాభా ప్రకారం బీసీలకు వాటా కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమాలలో చైతన్యవంతమైన యాదవ యువకులు క్రియాశీలక పాత్ర పోషించాలని భవిష్యత్తులో మన జనాభా ప్రకారం అన్ని రంగాలలో విద్యా,ఉద్యోగ ఆర్థిక సాంఘిక సంక్షేమ రంగాలతో పాటు ప్రధానంగా రాజకీయ రంగంలో వాటా దక్కేవరకు ఉద్యమాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిళ్ళ ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ మన ఐకమత్యమే మన బలమని రానున్న రోజుల్లో మన సత్తా చూపాలని నేటి యువతరం ఆ బాధ్యతలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యాదవ యువత జిల్లా అధ్యక్షులు బొల్లు రాము యాదవ్ సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షులు ఉడుత రవి యాదవ్ జిల్లా యువజన విభాగం ప్రధానకార్యదర్శి సందేబోయిన నాగరాజు యాదవ్ అరేపల్లి మాజీ సర్పంచ్ తొట్ల సత్తయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల నూతన కార్యవర్గాన్ని కూడా జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ నూతన కార్యవర్గం పొన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యక్షుడు సల్కం గాంధీ ప్రధాన కార్యదర్శి మాడుగుల పర్శారములు యాదవ్ కారదర్శి అసరి సుధాకర్ యాదవ్ యువజన విభాగం అధ్యక్షుడు గా దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్ ఉపాధ్యక్షుడు సల్కం బాలకిషన్ ప్రధాన కార్యదర్శి సల్కం పర్శారములు యాదవ్ కార్యదర్శిగా అసరి బాలకిషన్ దొరగొల్ల మహేశ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఎల్ ఆర్ ఎస్ రుసుము పై 25% తగ్గింపు రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ తెలిపారు.మంగళ వారం రోజున మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, ఆర్.పి లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ ఆర్ ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగిందన్నారు. 2020 సంవత్సరములో ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు ఈ నెల 31 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. కమీషనర్ మాట్లాడుతూ అనధికార లే అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్దీకరణ కొరకై ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల కోసం పురపాలక సంఘ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.25% రాయితీ అవకాశాన్ని పట్టణ ప్రజలంతా కూడా సద్వినియోగం చేసుకొని ప్లాటును క్రమబద్దీకరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో సి పి ఓ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే హెల్ప్ లైన్ నంబర్ 9505507248 కి సంప్రదించాలని సూచించారు.

# బీసీ గురుకుల బ్యాక్ లాగ్ సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మహాత్మ జ్యోతి పులే బిసి గురుకుల పాఠశాలలో 2025-26 సంవత్సరంలో మిగిలిపోయిన కాలేలను భర్తీ చేస్తున్నట్లు : ప్రిన్సిపాల్ సంధ్యారాణి**



తూప్రాన్ మేజర్ న్యూస్: జిల్లాలోని ఎంజేపీ మహాత్మ జ్యోతిబాపూలే, బీసీ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9వ తరగతిలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని నర్సాపూర్ ఎం.జే.పి.టి. బీసీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీ ఫర్ గర్ల్స్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి (రావెల్లి) తెలిపారు. నర్సాపూర్ ఎం.జే.పి.టి. బీసీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీ ఫర్ గర్ల్స్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి (రావెల్లి) మాట్లాడుతూ జిల్లాలోని బాలురు, బాలికల ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో 2025-26 సంవత్సరంలో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యా ర్థులు ఈనెల 31వ తేదీలోపు అన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 20వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, మెరిట్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

చిన్నశంకరంపేట:మేజర్ న్యూస్ ....మంగళవారం చిన్న శంకరంపేటలోని రాదే శ్యామ్ ఫంక్షన్ హాల్ లో 52 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ కింద రూ.52,06,032 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సమన్యాయంగా సీఎం ఫండ్ కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెదక్ జిల్లాకు తీసుకొచ్చి వనదుర్గ దేవాలయానికి, మెదక్ చర్చి అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అలాగే ఏడాది పాలనలో 24 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశామని ₹7,000 కోట్ల రూపాయలతో రైతు భరోసా దించామన్నారు. అలాగే మెదక్ నియోజకవర్గం లో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తె లిపారు. అలాగే చిన్న శంకరంపేట రోడ్ల అభివృద్ధికి రహదారుల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ ఎం పి పి తాళ్ల పందరి గౌడ్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్ రెడ్డి, సీనయర్ నాయకులు హలావత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మేడి గణేష్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి పుల్లారావు కుమ్మరి ప్రవీణ్ అంజా గౌడ్, జీవన్, తాసిల్దార్ అబ్దుల్ మన్నన్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తైబజార్ పశువుల సంత బైరంగా వేలం వేచిన : దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దుబ్బాక మున్సిపల్ పట్టణ కేంద్రములో మంగళవారం రోజున పురపాలక సంఘ కార్యాలయంలో స్పెషల్ఆఫీసర్ ( అదనపుకలెక్టర్,ఎల్ బి) ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 2025-26 ఆర్థికసంవత్సరం నకు గాను తైబజార్ పశువుల సంత యొక్క బహిరంగ వేలం వేయడం జరిగిందన్నారు. ఈ వేలంలో తైబజార్ నకు ఇద్దరు వ్యక్తులు వేలంలో పాల్గొనగ కిష్టమ్మగారి సుధాకర్ గత సంవత్సరం కంటే అధికంగా (2024-25 యందు రూ.11,10,500.00) రూ. 11,11,200/- లకు పాట పాడి దక్కించుకున్నారు. పశువులసంత వేలమునకు 8 మంది పాల్గొన్నారు, అందులో దూదిమెట్ల వెంకటేశ్వర్లు గత సంవత్సరం కంటే (2024-25 కి గానూ 19,60,000.00) అధికంగా 28,03,000/-రూ. పాట పాడి దక్కించుకోవడం జరిగగిందన్నారు.తదుపరి చర్యల నిమిత్తం ప్రత్యేక అధికారికి నివేదించడం జరుగుతుందని తెలిపారు.

# వాగును ధ్వంసం చేసిన.. సాయి కృష్ణ డెవలపర్స్ కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నరైతులు



పటాన్ చేరు మేజర్ న్యూస్: పటాన్ చేరు మండలం రుద్రారం గ్రామంలోనీ కొచ్చెరువు వాగులను ధ్వంసం చేసిన సాయి కృష్ణ డెవలపర్స్, వాగులను పూడ్చి ఇస్తారాజంగా వెంచర్లు, వేసి-అమ్మకాలు జరుపుతున్నారు. రైతుల పంటలు పండాలి అంటే పెద్దవాగు నుండి కాలువల ద్వారా రైతుల పొలాలకు నీరు చేరేది, ఆ కాస్త ఇప్పుడు వాగు పూర్చడం తో నీరు మొత్తం కరువైపోయిందని- అని రైతులు లబోదిపోమంటూ కలెక్టర్ కార్యాలయంకు పరుగులు పెట్టారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు, తక్షణమే సాయికృష్ణ డెవలపర్స్ వెంచర్ను- ఆపివేయాలంటూ యాజమాన్యంపై తక్షణం చర్యలు తీసుకోవాలంటూ రైతులు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# గీతం కు నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్



పటాన్ చేరు మేజర్ న్యూస్: గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ కు మరో ప్రతిష్టాత్మక ,పరిశోధన-ప్రాజెక్టును- కేంద్ర ప్రభుత్వ సంస్థ- మంజూరు చేసింది. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం-డిఎస్టి -లోని అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్-ఎఎన్ఆర్ఎఫ్- గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మేతహార్ రెజ కు ప్రతిష్టాత్మక -పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసినట్టు మంగళవారం నాడు వెల్లడించారు. ఈ పరిశోధనలు డాక్టర్ రేజాకు సహాయకారికి ఉండేందుకు జూనియర్ రీసెర్చ్ ఫెలో జేఆర్ఎఫ్ అవసరమని తెలిపారు ఎంటెక్ లేదా ఎంఎస్సీ గణితం ప్రథమ శ్రేణులు ఉత్తీర్ణులై గెట్ లేదా నెట్ ఆరవతతో పాటు మ్యాచ్ ల్యాబ్ ప్రోగ్రామింగ్ లో ప్రవీణ్యం ఉన్న 32 ఏళ్ల వయసులో ఉన్న వారు ఎస్సీ, ఎస్టీ ఓబీసీ అభ్యర్థులు మహిళలకు ఐదేళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు ఇచ్చి రూపాయలు 37 వేల బత్యంతో పాటు ఇంటి అద్దె కూడా ఇస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు డాక్టర్ రేజ 7873049059 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశ పెట్టి ఆమోదం తెలిపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి మండలికి తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

**✦ రాజకీయ విద్య ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం ✦ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయించిన ఘనత రాహుల్ గాంధీ గారికి దక్కుతుంది ✦ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు ✦ తెలంగాణ ఏర్పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేసిన కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుంది ✦ మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు : దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ , జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం**




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ బిల్లు ఆమోదం పొందినందుకు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చిన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వారి మంత్రివర్గ సహచరులకు తెలంగాణ ప్రభుత్వానికి అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీ రాహుల్ గాంధీ ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్ (కిత్నా ఆద్మీ హై ఉత్న రోటి దేనేక హై) ఇవ్వాలని తెలిపారు. దాని ప్రకారం శ్రీ రాహుల్ గాంధీ. మల్లికార్జున కర్గే. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్ ను అమలు జరిగేలా ఆదేశించిన రాహుల్ గాంధీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. శాసనసభలో ఆమోదం పొందిన బీసీ డిక్లరేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా ఆమోదించేలా బిజెపి నాయకులు బిఆర్ఎస్ నాయకులు వారి యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు తెలంగాణ ఇస్తా అని చెప్పి ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కి దక్కిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఇచ్చిన ఘనత రాహుల్ గాంధీ కి దక్కుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలను గెలిపించిన ప్రజలకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ ద్వారా ఆమోదం పొందేలా చేసి వారి యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్ ఫిషర్మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ మహిళా మండల అధ్యక్షురాలు కూతురి సుమలత కూడవెల్లి డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడవెరుగు రమేష్ భూంపల్లి భీమ్ రావు ఎల్లన్న గారు సురేందర్ రెడ్డి కూతురి చందు మధుగని వెంకట్ దేవర మైపాల్ యాదవ్ దమ్మ గోని బిక్షపతి గౌడ్ బోయిని పరశురాములు తిప్పన బోయిన స్వామి తిప్పన బోయిన యాదగిరి తిప్పన బోయిన పున్నవ్వ తిప్పన బోయిన విజయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన : జిల్లా అదనపు కలెక్టరు.గరిమ అగర్వాల్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని దుబ్బాక లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళ వారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులతో సుమారు 45 నిముషాల పాటు మ్యాథ్స్, ఫిజిక్స్ కు సంబంధించిన అంశాలు తెల్స్ సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం గురించి అడిగి వాటిని అర్థం అయ్యేలా వివరించడం జరిగింది.విద్యార్థులతో నల్లబల్ల పైన ఆ రెండు సబ్జెక్టు లకు సంబంధించిన దయాగ్రామ్ లు గీయించి వారికి వాటి గురించి పూర్తిగా అర్థం అయ్యేలా వివరించింది. క్వశ్చన్స్ అడిగి అన్సర్స్ చెప్పిన విద్యార్థులు ప్రణీత్, చరణ్, నవీన్ కుమార్ లను అభినందించారు. ఉజ్వల భవిష్యత్తును గురించి వివరించింది.కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించింది. ఐ ఏ ఎస్ , ఐ పి ఎస్ అధికారులు కావాలని కోరింది.అనంతరం వంటగదిని స్టోర్ రూమ్ ను బోజనశాలను పరిశీలించారు. వంటలో నాణ్యత ఉండాలని చెప్పారు.కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు.ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అన్నం మెత్తగా అవుతుందని అప్పుడే వండిన అన్నంను చెక్ చేసి డి ఏం సివిల్ సప్లై కి పోన్ చేసి బియ్యం నాణ్యమైనవి పాతవి ఇవ్వాలని అదేశించగా ఏం ఆర్ ఓ, సివిల్ సప్లై డి టి తో మాట్లాడి వెంటనే ఆ బియ్యాన్ని రీప్లేస్ చేశామన్నారు. ఆర్ ఓ ప్లాంట్ లేదని ఆ ప్లాంట్ కావాలని ప్రిన్సిపాల్ రిక్వేస్ట్ చేయగా ఏ ఈ మున్సిపల్ దుబ్బాక తో ఎష్టిమేట్ వేయించి వినతిపత్రం సమర్పించమని ఆదేశించింది. డైనింగ్ హాల్ లో ఈగలు ఎక్కువ వాలుతున్నాయని గమనించి వెంటనే మున్సిపల్ కమిషనర్



కి ఈగల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కమీషనర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాన్నారు. ఈ కార్యక్రమం ఏం ఆర్ ఓ,ఏం పి డి ఓ, కమీషనర్ మెడికల్ ఆఫీసర్ తదితర అధికారుల అనధికారులు పాల్గొన్నారు.

## పచ్చని గ్రామాల పై కాలుష్యా పంజా

### ఫారెస్ట్ అధికారి శుశీల్ కుమార్ తో - ఎంపీ రఘునందన్ రావు భేటీ

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేస్తున్న- డంపింగ్ యార్డ్- ను -వెంటనే రద్దు చేయాలి- అంటూ- గుమ్మడిదల నాయకులతో కలిసి ఎంపీ రఘునందన్ రావు ఢిల్లీలోని ఫారెస్ట్ అధికారి సుశీల్ కుమార్ అవస్తి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి తో భేటీ. పచ్చని పొలాలు విశాలమైన గ్రామాలను కాలుష్యంతో కంపు చేయొద్దు- అంటూ కాలుష్యాన్ని- చెత్త చెదారాన్ని,ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి గ్రామాల- మధ్యన వేయడం సరైనది



కాదు -అంటూ వ ం ం డ ౕ ల నాయకులతో కలిసి ఢిల్లీలోని ఫారెస్ట్ అ ది, కా రి తో మాట్లాడిన ఎంపీ రఘునందన్ రావు, తక్షణమే డంపింగ్ యార్డ్ ను అక్కడ నుంచి తొలగించాలి -అంటూ జీవో ను రద్దుచేసి గ్రామాలను- సురక్షితంగా కాపాడాలని ఫారెస్ట్ అధికారి సుశీల్ కుమార్ అవస్తి డైరెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,బాల్ రెడ్డి, గుమ్మడిదల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని పాత ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో గల తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ మను చౌదరి మంగళ వారం రోజున క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ విద్యాసంస్థలో 75% మైనార్టీలకు, 25% ఇతరులకు సీట్లు కేటాయిస్తున్నట్లు ప్రస్తుతానికి 287 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు ప్రిన్సిపల్ భాను ప్రకాష్ కలెక్టర్ కు తెలిపారు. దాదాపు సగానికి పైగా సీట్లు ఖాళీగా ఉన్నందున అసహనం వ్యక్తం చేశారు. ఇతర గురుకులాల్లో సీట్లు దొరక్క చాలామంది విద్యార్థులు లైన్ లో ఉన్నారని, ఈ అకాడమిక్ సంవత్సరం ముగియగానే మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలందరితో సమావేశం నిర్వహించి ఈ మైనారిటీ గురుకులాల్లో పిల్లలను చేర్పించేలాగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు .అతి త్వరలో పరీక్షలు ఉన్నందున ఆల్ ద బెస్ట్ తెలిపారు. కఠిన సబ్జెక్టును ఎక్కువసార్లు చదవాలన్నారు. ప్రతి ఒక్కరు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి కుటుంబానికి , చదివిన విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు డార్మెంటరీ గదిలో ఫ్యాన్లు ఏర్పాటు స్పోర్ట్స్ మెటీరియల్ ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. 100% ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మధ్యాహ్న సమయం కావున విద్యార్థులతో కలిసి ప్లేట్ పట్టుకొని లైన్లో నిలబడి అన్నం, కూర వడ్డించుకుని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అన్నమే కాకుండా కూరను సైతం మొత్తం తినాలని విద్యార్థులకు తెలిపారు డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరమైన భోజనాన్ని వండాలని సిబ్బందికి తెలిపారు.

## లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

### ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన ‘ బక్కల బాలమణి W/O బక్కల నర్సింలు’ భార్య గతకొంత కాలంగా ఆరోగ్య ము బాగాలేక హాస్పిటల్ లో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేసుకోగా ఆ వచ్చిన చెక్కును మంగళవారం మాజీ ఎంపీటీసీల పురం రాజమైన కృష్ణ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో.. తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య,
పత్తి బాబు, మంతురి సత్తయ్య, పత్తి రమేష్, వనం సంతోష్,Md లతీఫ్ బోలబోయి మహేష్ పడిగే వెంకటేష్, మదరి రాజు, కటికే నారాయణ, బచ్చన అశోక్, లింగ యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.